వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 14 సెప్టెంబరు 2025



## నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటా..

**– సామాజికవేత్త సబ్బని వెంకట్**

**పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించేందుకు రావడం పట్ల పలువురి హర్షం**

జమ్మికుంట సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే): హుజరాబాద్ నియోజకవర్గం లోని పాలు ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ హాస్టలను సామాజికవేత్త సబ్బని వెంకట్ పరిశీలించారు. నియోజకవర్గంలోని పలు పాఠశాలలో, హాస్టల్లో ఉంటున్న విద్యార్థులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి సమస్యలను సబ్బని వెంకట్ కు తెలియజేశారు. విద్యార్థుల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ తో పాటు ఫ్యాకల్టీ టీచర్లను ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా విద్యార్థుల కు హామీ ఇచ్చారు.



## పిడిఎస్ రేషన్‌ను పట్టుకున్న ఎస్సై రమాకాంత్

బోయిన్ పల్లి మండల కేంద్రంలో అక్రమంగా నిలువ ఉంచిన పీడీఎస్ రైస్ ను పట్టుకున్నట్లు ఎస్ ఐ రమాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మండల కేంద్రం లోని ఒక పాత ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన పిడిఎస్ రైస్ ఉన్నట్లు నమ్మదగిన సమాచారం వచ్చిన వెంటనే వెళ్లి చూసి ,దానికి సంబంధించిన టువంటి కోనరావు పేట మండలం కొండాపూర్ కు చెందిన పెద్దగంటి అంజయ్య వ్యక్తినీ పట్టుకొని అతని పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## మున్నూరు కాపు ముద్దుబిడ్డ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా ఘన సన్మానం

జమ్మికుంట సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే): మట్టిలో మాణిక్యం, హలం పట్టిన చేతిలో కలం పట్టి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తూ కరీంనగర్ జిల్లా తెలుగు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన అవినాష్ పటేల్ ను జమ్మికుంట మండల మున్నూరుకాపు సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. మొదటినుండి సామాజిక స్పృహ కలిగిన అవినాష్ నిరంతరం అనేక సామాజిక సేవలలో పాల్గొంటు, సాహిత్యముపై మక్కువతో రచనలు చేస్తూ 'తండ్లాట'అనే కవిత సంకలానాన్ని వేయడం జరిగిందని మున్నూరు కాపుముద్దుబిడ్డ మా అందరికి గర్వకారణమని జమ్మికుంట మండల మున్నూరు కాపు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాపు నాయకులు కడెం జనార్ధన్, ఆకుల రాజేందర్, పొనగంటి సంపత్ కుమార్,( పి.ఎ.సి.ఎస్ చైర్మన్)ఆకుల పోచయ్య, పొనగంటి రవికుమార్ (పీజే ఆర్),ఊడుగుల మహేందర్, పొనగంటి సందీప్, సిరియాల విజయ్,పొనగంటి ప్రశాంత్,ఆకుల రాము, ఆకుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.




## లోక్ అదాలత్‌లో 924 కేసులో పరిష్కరణ

హుజురాబాద్ సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే): శనివారం రోజున హుజురాబాద్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ లోకాదాలతో 924 కేసుల పరిష్కారం జరిగిందని హుజురాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ కిరణ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం తీసుకునే నిర్ణయాల వల్ల సమస్యలు కొనితెచ్చుకుంటామని దాని ద్వారా నేరాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. అన్ని సమస్యలకు మూలం తొందరపాటు అని రాజీమార్గమే రాజమార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పద్మ సాయి శ్రీ , రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వీణ ప్రణతి, స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ ఈశ్వరయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, హుజురాబాద్ ఏసిపి మాధవి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉపేందర్, పట్టణ సిఐ కరుణాకర్ మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# విజ్ఞతతో రాజీ.. ప్రశాంతతకు పూచీ

ఖమ్మం: లోక్ అదాలత్‌లో రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకుంటే ఇరువర్గాలు విజయం సాధించినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ అన్నారు. ఖమ్మం జిల్లాలోని కోర్టుల్లో శనివారం మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాసదన్‌లో జిల్లా జడ్జి జి.రాజగోపాల్ లోక్ అదాలత్ ప్రక్రియను ప్రారంభించారు. రాజీపడిన కక్షిదారులకు పూలమొక్కలు బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. సత్వర న్యాయం పొందాలంటే కక్షిదారులు కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని, వివాదాలను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ వేదికలు ఉపయోగపడతాయని చెప్పారు. ఇరువర్గాలు విజ్ఞతగా ఆలోచించి తెలివైన 'రాజీ' నిర్ణయం తీసుకుంటే మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. భార్యాభర్తల కేసుల్లో ఇద్దరు కలిసుంటే వారి సంతానంతోపాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని చెప్పారు. గత లోక్ అదాలత్‌లో 19,849 కేసులు పరిష్కరించామని, ఈసారి ఎక్కువ పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. లోక్ అదాలత్‌లో కేసు పరిష్కరించుకుంటే ఇద్దరూ విజేతలేనని న్యాయమూర్తి ముక్తాయించారు. న్యాయాధికారులు డి.రాంప్రసాదరావు, ఎం.కల్పన, టి.మురళీమోహన్, కె.వి.చంద్రశేఖర్‌రావు, కె.దీప, బి.రజనీ, వై.బిందుప్రియ, వి.మాధవి, బి.నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు, మందడపు శ్రీనివాసరావు, బి.గంగాధర్, పి.వెంకయ్యచౌదరి పాల్గొన్నారు.




## రేణు అగర్వాల్ హత్యకేసులో ఇద్దరు అరెస్టు

హైదరాబాద్ : కూకట్ పల్లి లో రేణు అగర్వాల్ మర్డర్ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ ఈ నెల పదవ తేదీన కూకట్ పల్లి లోని స్వాన్ లేక్ అపార్ట్మెంట్ లో రేణు అగర్వాల్ అనే మహిళ హత్య కు గురైంది. హర్ష, రోషన్ ఇద్దరు లు కలిసి మర్డర్ చేశారు. ఇద్దరినీ రాంచి లో అదుపులోకి తీసుకున్నాం.నిందుతుల నుంచి ఏడు తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. నిందితులు మూడు రోజులుగా ప్లాన్ చేసుకున్నారు. డబ్బులు, బంగారం కోసం మర్డర్ చేశారు. ప్రెషర్ కుక్కర్ తో కొట్టి తర్వాత కట్టేసి గొంతు కోసి చంపారు. హర్ష కు, రోషన్ కు ఇద్దరి కీ ముందు నుంచి పరిచయం ఉంది. రోషన్ స్వాన్ లేక్ అపార్ట్మెంట్ లో అగర్వాల్ ఫ్యామిలీ కీ తెలిసిన వాళ్ళ ఇంట్లో పనిచేసేవాడు. హర్ష డ్రగ్ అడిక్ట్.. గతంలో రోహబిలిటేషన్ సెంటర్ లో ట్రీట్మెంట్ తీసుకున్నాడు. బైక్ మీద బయటకు వెళ్లి హాఫీజ్ పేట్ లో క్యాబ్ తీసుకొని రాంచి కీ పోయారు. క్యాబ్ డ్రైవర్ సోషల్ మీడియా లో చూసి పోలీసులకు సమాచారం ఇచ్చాడని అయన అన్నారు.

## కొండగట్టుకు పోటెత్తిన భక్తులు

జగిత్యాల : జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శనివారం భక్తుల రద్దీ, ఆధ్యాత్మిక వాతావరణంతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. అంజన్న దర్శనానికి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజల అనంతరం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ప్రదర్శనలు నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్, ఇంద్రవెల్లి, జైపూర్ , నస్పూర్ నుంచి తరలివచ్చిన గిరిజన కళాకారులు చిరుతల భాగవతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రావ్యమైన పాటలు, నృత్యం, తాళనాదాలతో భక్తులను అలరించిన జేశారు. ఆలయ ప్రాంగణమంత శ్రీరామ జయరామ జయజయ రామ, జై హనుమాన్ నినాదాలతో మారుమోగింది. భక్తులు దర్శనంతో పాటు భాగవతాన్ని వీక్షించి ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## గాయత్రి విద్యానికేతన్‌లో వైభవంగా వైష్ణవానం శ్రీ కృష్ణ జయంతి వేడుకలు




పెద్దపల్లి : పట్టణంలోని గాయత్రి విద్యాని కేతన్‌లో శనివారం వైష్ణవానం శ్రీకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి, శ్రీ కృష్ణుని పూజించి కార్యక్రమా న్ని ప్రారంభించారు. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారి అందమైన అలంకరణ, సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకుల్ని ఆకట్టుకున్నాయి. వేడుకలలో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహపూర్వకంగా సందడిగా సాగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడి బాలలీలలను ప్రతిబింబిస్తూ వినోదాన్ని పంచారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను అబ్బురపరిచాయి. కార్యక్ర మానికి హాజరైన గాయత్రి విద్యాసంస్థల కరెస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సత్యం, ధర్మం, ప్రేమ, భక్తి వంటి విలువలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని ఆమె అన్నారు. పండుగలు మన సంస్కృతిని, సంప్రదాయాల ను పిల్లలకు పరిచయం చేస్తాయని, వాటి ద్వారా మానవతా విలువలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## కుక్క కావాలా..!

నల్గొండ జిల్లా పరిషత్తు: శునకం అంటేనే విశ్వాసానికి ప్రతీక. వీటిని మచ్చిక చేసుకుంటే ఇంటికి భద్రత కల్పిస్తుంది. ఇటీవల వీధి కుక్కల సంఖ్య పెరిగి.. చిన్నారులు, పెద్దలపై దాడులు చేస్తున్నాయి. వీటిని నియంత్రించాలని, రోడ్ల మీద కనిపించకుండా చూడాలని.. న్యాయస్థానాలు ప్రభుత్వాలను ఆదేశించాయి. ఈ నేపథ్యంలో నల్గొండ పురపాలిక యంత్రాంగం ఒక వినూత్న ఆలోచన చేసింది. జిల్లా కేంద్రంలోని వీధుల్లో కుక్కల సంఖ్యను తగ్గించే ప్రక్రియలో భాగంగా దత్తత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎనిమిది వారాలు నిండిన కుక్క పిల్లలను తల్లి నుంచి వేరు చేసి వాటికి వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తి చేసి జంతు ప్రేమికులకు దత్తత ఇస్తోంది. హైదరాబాద్ జీహెచ్ఎంసీ తర్వాత నల్గొండలోనే ఈ కార్యక్రమం చేపట్టడం విశేషం.



## యువత ప్రజాహిత కార్యక్రమాల్లో ముందుండాలి: ఎస్సై కొట్టే ప్రసాద్

కమాన్ పూర్: యువత ప్రజాహిత కార్యక్రమాల్లో ముందు ఉండాలి అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఇస్లాం నగర్ చెందిన ఖదీర్ కుమార్తె చిన్నారి వైద్య చికిత్స కోసం హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సేకరించిన రూ, 61,వేల రూపాయలు హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ ఆధ్వర్యంలో కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కొట్టే ప్రసాద్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు హెల్పింగ్ హాండ్స్ తమవంతుగా ఆర్థిక సహాయం అందజేస్తూ వారికి అండగా నిలుస్తుండడం అభినందనీయమన్నారు. ఇలాగే ఇకముందు కూడా మరి ఎంతోమందికి చేయూతనించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. తమ వంతు కూడా ఆర్థిక సేవ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఇటువంటి రూపాయలు పేదవారికి ఎంతో అవసరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారగోని సతీష్, ఏ.ఎస్.ఐ రహీమ్, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మల్యాల విజయ్, గీసగోని శ్రీనివాస్ ,మహమ్మద్ జావీద్, సయ్యద్ జాకీర్, పూసాల నరసింహా చారి, మహమ్మద్ అఫ్సర్, మల్యాల నరేష్ గౌడ్, నారగోని ప్రశాంత్ , మెహ్రాజ్ ఖాన్ అహ్మద్, కీర్తి సాయి, కీర్తి పూర్ణచందర్, ఈరగోణి సాయి, నల్లెల్లి ఈశ్వర్, కాసర్ల సంతోష్, మహమ్మద్ సద్దాం, ఖాదీర్, ఎండి జాకీర్, షఫీ, సాబీర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వంతోనే శాశ్వత పరిష్కారం



సూర్యాపేట : వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకున్నప్పుడే గ్రామాల్లో శాంతి నెలకొంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద అన్నారు. సూర్యాపేటలోని జిల్లా కోర్టుల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను న్యాయమూర్తి లాంఛనంగా ప్రారంభించి కక్షిదారులనుద్దేశించి ప్రసంగించారు. స్వల్ప భూ వివాదాల కారణంగా ఘర్షణలు, తత్ఫలితంగా క్రిమినల్ కేసులు పెరిగిపోతున్నాయన్నారు. వివాదం ఉత్పన్నం కాగానే మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుంటే ప్రశాంత జీవితం గడపవచ్చన్నారు. పెండింగ్ కేసులను కూడా మీడియేషన్‌ను ఆశ్రయించడం ద్వారా సత్వర, శాశ్వత పరిష్కారం పొందవచ్చని పేర్కొన్నారు. రాజీమార్గంలో వివాదాల పరిష్కారానికి ముందుకొచ్చిన కక్షిదారులకు న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. అనంతరం కక్షిదారులకు వివిధ చట్టాలపై జడ్జీలు విశదీకరించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఫర్హీన్ కౌసర్, జూనియర్ సివిల్ జడ్జిలు గోపు రజిత, ఎన్.అపూర్వ రవళి, ఎం.మమత, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి వెంకటరమణ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కొంపెల్లి లింగయ్య, ఎస్.రాజు, డీఎస్పీ ప్రసన్నకుమార్, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

5,444 కేసులు పరిష్కారం: జిల్లా వ్యాప్తంగా సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి కోర్టులలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 5,444 కేసులు పరిష్కారమయ్యాయి. సూర్యాపేటలో 2,211 కేసులు పరిష్కారం కాగా.. వాటిలో 1944 క్రిమినల్, 214 ప్రీలిటిగేషన్ కేసులున్నాయి. 53 మోటారు వాహన ప్రమాదాల క్లెయిముల్లో రూ.3.6 కోట్లు బాధితులకు పరిహారంగా చెల్లించారు.